విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 04, జనవరి 2023

ఈక్రాప్ పంటలు పరిశీలన

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని పి కొట్టాలపల్లి గ్రామంలో మంగళవారం రైతులు సాగు చేసిన పంటలు నమోదు ఈ క్రాప్ బుకింగ్ పర్యవేక్షణ చేసిన వ్యవసాయ సహాయ సంచాలకుల పద్మజ రైతులు మాట్లాడుతూ ప్రతి రైతు తప్పకుండ క్రాప్ బుకింగ్ చేయించుకొంటే ప్రభుత్వం ద్వారా లభించే పథకాలకు అర్హత పొందుతారని సూచించారు, ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య వ్యవసాయ శాఖ సిబ్బంది రాఘవేంద్ర. తదితరులు పాల్గొన్నారు.

బీటీ ప్రాజెక్టుకు శాశ్వత నీరు వచ్చేలా చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-గుమ్మఘట్ట : మండలంలో ఉన్న బీటీ ప్రాజెక్టు కు శాశ్వత నీరు వచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీపీఐ తాలూకా కార్యదర్శి కోరారు. ఈ సందర్భంగా సిపిఐ తాలూకా కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ అకాల వర్షాలతో ప్రాజెక్టు నిండి ఉంది రైతులు కూడా హర్ష వ్యక్తం చేశారు. బైరావనీతిప్ప ప్రాజెక్టు శాశ్వత పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకోవాలని వేదావతి నదిపై ఉన్న భైరవా నుతిప్ప ప్రాజెక్ట్ కు దాదాపు 20 సంవత్సరాల నుండి వర్షాలు రాక పనులు కోల్పోయి ఆ మండల ప్రజలు పొట్ట చేత పట్టుకుని ఇతర రాష్ట్రాలకు వలస వెళుతున్నారు.వలసలు నివారించాలంటే ముఖ్యంగా అక్కడ ఉన్న భైరవనీతిప్ప ప్రాజెక్టు నీరు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మరియు చిన్నపాటి పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. కర్ణాటక నుండి వర్షాలు ఎక్కువైనప్పుడు భైరవాణి తిప్ప ప్రాజెక్టుకు నీరు వచ్చేవి ప్రస్తుత పరిస్థితులు అక్కడ కర్ణాటక ప్రభుత్వం 8 చెక్ డ్యాములు పటిష్టంగా నిర్మాణం చేపట్టారు దానివల్ల నీరు రాకుండా పోయిందన్నారు.గత గత ప్రభుత్వం బిటీ ప్రాజెక్టుకు నీరు అందించాలని 968 కోట్ల ఖర్చుతో కృష్ణ జిల్లాలను మళ్లించేందుకు నిధులు కేటాయించారు.కొద్దిపాటి పనులు కూడా ప్రారంభించారు తర్వాత ప్రభుత్వం మారిపోయింది.కావున తమరు ఈ విషయంపై స్పందించి బిటిపి ప్రాజెక్టుకు నీరు అందించేందుకు కృషిచేసి సుజల స్రవంతి పథకంలో భాగంగా జీడిపల్లి రిజర్వాయర్ నుండి 3.70 టీఎంసీల నీటిని ఎత్తిపోతల పథకం ద్వారా తరలించి గుమ్మగట్ట మండల 12,400 ఆయ కట్టు రైతులు లను ఆదుకోవాలన్నారు. సిపిఐ మండల కార్యదర్శి తిప్పేస్వామి.నరసింహులు ప్రశాంత్ రెడ్డి. లక్ష్మిరెడ్డి అంజి పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో అపరిశుభ్రత

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలపై ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణ కరువై పాఠశాలల సమయ పాలనలోనే తరగతి గదుల్లో సమీపంలో పదుల సంఖ్యలో పందులు సంచరిస్తున్న ఉపాధ్యాయులు మాత్రం తమకేమీపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల పాఠశాల ఆవరణలో పారిశుధ్య నిర్వహణపై లేదు అని ఏఐఎస్ఏఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చిరంజీవి మంగళవారం పాఠశాల నందు పరిశీలించి అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల ఆవరణ నందు, అసంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని అధికారులు మార్పురాక పోగా పాఠశాలలో తరగతి గదుల్లో, ఆవరణలోను పందులు సంచరిస్తుండడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో పందులు సంచరిస్తే విద్యార్థులు జ్వరాల భారిన పడే అవకాశం ఉందని, ఈ విషయమై జిల్లా అధికారులు విచారించి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులతల్లిదండ్రులు కోరుతున్నారు.

నూతన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల పరిధిలోని సానే వారి పల్లి సచివాలయంలో నూతన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. జడ్పిటిసి తిరుమల సేవినాయక్,ఈవోఆర్ డి ఖాధర్ బాషా , మలక వేముల సర్పంచ్ రమణ, వైయస్సార్ సిపి నాయకులు టి. శ్రీనాథ్, టి. రమణ, పంచాయతీ సెక్రటరీ రమాదేవి, రాధ ఆధ్వర్యంలో 23 కొత్త పెన్షన్ పంపిణీ చేశారు. మరో రూ.250 పెంచి రూ.2,750 ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, వాలంటీర్లు జ్యోతి,ధను తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు సిపిఐ జిల్లా నాయకుడు గోవిందరెడ్డి, మండల కార్యదర్శి బాలచంద్ర ఆధ్వర్యంలో రూరల్ సిఐ, వేణుగోపాల్ ఎస్సై శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా విచ్చేసి విశాలాంధ్ర క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాలాంధ్ర పేపర్ దినదిన ప్రవర్తమానంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లాలని, ప్రజల శ్రేయస్సు కొరకు ఉన్నది ఉన్నట్లు వాస్తవాలు, పత్రికలో వ్రాస్తూ ప్రజలకు తెలియజేస్తున్నది అన్నారు.

వైఎస్సార్ భీమా అందజేత

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: పట్టణంలోని 14 వ వార్డు నందు కాత్రుని 33 సంవత్సరాల మహిళ అనారోగ్య కారణాలతో ఇటీవలమృతి చెందడం జరిగింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు జరుపుతున్న వైయస్సార్ బీమా పథకంలో భాగంగా మంగళవారం మృతురాలి కుటుంబ సభ్యులకు వైయస్సార్ బీమా పథకంకింద తక్షణ సహాయం పదివేల రూపాయలను వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ అందజేసారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, పట్టణ కన్వీనర్ ముస్తాక్ మాట్లాడుతూ వైయస్సార్ బీమా బాధిత కుటుంబాలను అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు జరుపుతున్నారని, ని అనంతరం 90 వేల రూపాయలు కుటుంబ సభ్యులకుఅందించబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వలి, కౌన్సిలర్లు డిష్ గోవిందు , ఫక్రుద్దీన్ ,పట్టణ కన్వీనర్ ముస్తాక్, కో ఆప్షన్ మెంబర్ నజీర్, గోరంట్ల సత్తి, తదితర కౌన్సిలర్లు సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ పాల్గొన్నారు.

జిల్లా జట్టుకు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఉమ్మడి జిల్లా అనంతపురం సత్యసాయి జిల్లా లోనే ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు విడపనకల్ మండలం పాలూరు ఉన్నత పాఠశాలలో నిర్వహించారు హాకీ పోటీలలో కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు హాకీ అండర్ 14 లో మహేంద్ర బాబు 9వ తరగతి సాదిక్ వలి 7వ తరగతి అండర్ 17 లో శివానంద 9 వ తరగతి వీరు జిల్లా స్థాయి జట్టుకు ఎంపిక అయ్యారు రాష్ట్రస్థాయి పోటీలలో వీరు అనంతపురం జిల్లా తరఫున పాల్గొంటారన్నారు ఈ రాష్ట్ర స్థాయి పోటీలో తూర్పుగోదావరి జిల్లాలో నిర్వహిస్తున్నట్లు హెచ్ఎం చెన్న కృష్ణారెడ్డి తెలిపారు. ఎంపిక కావడం పట్ల పి.డి ప్రభాకర్‌ను విద్యార్థులను అభినందించారు

5న పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-కొత్తచెరువు: నూతనంగా మండలానికి మంజూరైన పింఛన్లను ఈనెల 5వ తేదీ పుట్టపర్తి ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి వీటిని పంపిణీ చేస్తారని ఎంపీడీవో సిద్ధారెడ్డి తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యాల్లో పింఛన్దారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలానికి 254 పింఛన్లను మంజూరు అయినాయని వీటిని లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు .

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించండి

విశాలాంధ్ర -కొత్తచెరువు: సీజనల్ వ్యాధుల పైన గ్రామాల్లోని ప్రజలకు ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని వైద్యాధి కారి డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో మండలంలోని ఆశా కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సీజనల్ వ్యాధుల పైన ప్రజలకు అవగాహన కల్పించాలని అలాగే పరిసరాల పరిశుభ్రత గురించి వివరించాలన్నారు ఎ సిహెచ్ఓ గౌరీదేవి ఎంపీహెచ్ఓ కంబగిరి స్వామి సుబ్బరాయుడు సూపర్వైజర్లు నరసింహులు సూర్యనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు

పేదల జీవితాలలో వెలుగులు నింపడమే ధ్యేయం

విశాలాంధ్ర-విడపనకల్లు: రాష్ట్రంలోనే అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించి పేదల జీవితాలు వెలుగు నింపడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మంగళవారం డొనేకల్ గ్రామ సర్పంచ్ పి ఎర్రమ్మ వైసిపి నాయకులు రాంబాబు సురేష్ మల్లికార్జున లింగారెడ్డి అన్నారు. గడేకల్ గ్రామంలో ఎంపిపి కరణం పుష్పవతి భీంరెడ్డి ఆధ్వర్యంలో సచివాలయం నందు పింఛన్లు పంపిణీ చేశారు.పాల్తూరు గ్రామ సర్పంచ్ బ్యాలారాణీ రాజశేఖర్ ఆధ్వర్యంలో జి మాల్లాపురం గ్రామం నందు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మాత్రమే పేదలకు అందిస్తోందని తెలిపారు.

ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-రాప్తాడు : గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని జెడ్పీటీసీ పసుపుల హేమావతి, సర్పంచ్ ప్రభావతి కొనియాడారు. హంపాపురం సమీపంలో ఉన్న ఎస్వీఐటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా మరూరు గ్రామంలో మంగళవారం డాక్టర్ పి.శ్రీనివాసులుతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కరస్పాండెంట్ వీబీఆర్ శర్మ, ఛైర్మన్ బీవీ కృష్ణారెడ్డి, వైస్ ఛైర్మన్ వెన్నపూస రవీంద్రరెడ్డి,కళాశాల సీఈఓ ఆనందకుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సూర్యశేఖరరెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎం. శ్రీనివాసులు నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ ఎంపీటీసీ సభ్యుడిని అనర్హుడిగా ప్రకటించండి

విశాలాంధ్ర -ఉరవకొండ: పట్టణంలోని తొమ్మిదవ ఎంపిటిసి స్థానంలో గత స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ గుర్తుపై గెలిచిన వన్నూరు సాహెబ్. అధికార వైసీపీ పార్టీలో చేరాడని అతనిని ఎంపీటీసీ సభ్యుడిగా అనర్హుడుగా ప్రకటించాలని సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జె మల్లికార్జున, మరియు ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు మంగళవారం ఎంపీడీవో కు వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా ఏఐటీయూసీ నాయకులు చెన్నారాయుడు, ఉరవకొండ మండల కార్యదర్శి తలారి మల్లికార్జున మాట్లాడుతూ సిపిఐ పార్టీ తరఫున గెలిచిన ఎంపీటీసీ స్థానానికి రాజీనామా చయకుండానే అధికార వైసిపిలో చేరడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వేరే పార్టీలో గెలుపొందిన ప్రజాప్రతినిధులు రాజీనామా చేసి తమ పార్టీలోకి రావాలని గతంలో ప్రకటించడం జరిగిందని ఉరవకొండలో సిపిఐ పార్టీ ఎంపీటీసీ గా గెలుపొందిన వన్నూరు సాబ్ చేత ఎందుకు రాజీనామా చేయించలేదని ప్రశ్నించారు. వన్నూరు సాహెబ్ స్వచ్ఛందంగా ఎంపీటీసీ స్థానానికి రాజీనామా చేయాలని లేని పక్షంలో ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని వారు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ ఉరవకొండ మండల కార్యదర్శి తలారి మల్లికార్జున మహిళా నాయకులు వన్నూరమ్మ, నూర్జహాన్, గణప మల్లికార్జున ఏఐటీయూసీ నాయకులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

పంటల బీమా మంజూరు చేయండి

విశాలాంధ్ర- బత్తలపల్లి : పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులకు వెంటనే పంటలు బీమా నగదు మంజూరు చేయాలని రైతు సంఘం, సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ యుగేశ్వరిదేవిని కలిసి వినతి పత్రం అందించారు. రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేశు మాట్లాడుతూ 2021- 22 సంవత్సరంలో పంటలు సాగు చేసిన రైతులు వర్షాభావ పరిస్థితిల వల్ల పూర్తిగా నష్టపోయారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సికె పల్లి లో ప్రారంభించారని కానీ మండలంలో రైతులకు ఇప్పటివరకు ఒక్క రూపాయి పడలేదన్నారు. అర్హులైన రైతులందరికీ వెంటనే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మండలంలో అర్హులైన రైతులు రైతు భరోసా కేంద్రాల ద్వారా గుర్తించారని ఇంతవరకు ఒక్క రూపాయి కూడా డబ్బు జమ చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి వెంటనే రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండా ఓబులేసు, రామకృష్ణ, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

తారకాపురంలో రైతుకు త్రీవ నష్టం

మిరప పంటపై కలుపు మందు పిచికారి
రెండు ద్విచక్ర వాహనాలకు నిప్పు
వరుస సంఘటనలతో రైతు కుదేలు
నిందితుల కోసం పోలీసులు గాలింపు

విశాలాంధ్ర బొమ్మనహాళ్: కక్షలు ఉంటే ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడం ఘర్షణలకు దిగడం సంఘటనలు చోటుచేసుకుంటాయి. అయితే కొందరు దుండగులు ఆర్థిక నష్టం కలిగించాలని పంటలకు కలుపు మందు పిచ్చికారిచేయించి నష్టం జరిపించడం, వస్తువులకు నిప్పులు పెట్టడం ఇలాంటి సంఘటనలో చోటు చేసుకుంటున్నాయి. మండలంలోని తారకాపురం గ్రామంలో మిరప పంటకు కలుపు మందు పిచికారి చేసి రెండు ద్విచక్ర వాహనాలకు నిప్పు పెట్టి న సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు బాధితులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన చాకలి నాగేంద్ర తనకు చెందిన నాలుగున్నర ఎకరాలు పొలంలో మిరప పంటను సాగు చేశారు. మిరప పంట పూత వచ్చి కాయలు కాస్తుంది. ఈ సమయంలో కొందరు గుర్తు తెలియని దుండగులు సోమవారం అర్ధరాత్రి ఆ పొలంలో క్షుద్ర పూజలు చేసి అదే కాకుండా గ్రెసిల్ అనే కలపమందును పంటకు మొత్తం పిచికారి చేసి గ్రామంలోకి వెళ్లి నాగేంద్ర ఇంటి నుంచి బయటికి రాకుండా తలుపుకు గోళ్ళం పెట్టి బయట ఉన్న రెండు ద్విచక్ర వాహనాలు నాగేంద్ర కు చెందిన ఏపి 02 ఏ డబ్ల్యూ 6095 నెంబర్ గల హెచ్ఎఫ్ డీలక్స్, ఇతని బంధువైన నాగరాజుకు చెందిన కే.ఏ 34 ఈజి 7595 నెంబర్ గల ప్లాటినా ద్విచక్ర వాహనానికి నిప్పు పెట్టారు. బయట ఉన్న ఎద్దులు ఆ మంటలకు గాబరి కావడంతో గుర్తుతెలియని దుండగులు పరారీ అయిపోయారు. ఆ సమయంలో నాగేంద్ర తలుపులు తీసే ప్రయత్నం చేసి అరుపులు చేయడంతో చుట్టుపక్కల వారు బయటకు వచ్చి చూశారు. మంటలు చెలరేగిపోవడంతో ఆర్పే ప్రయత్నం చేశారు. నాగేంద్ర ఇంటి తలుపులు తీసి బయటికి వచ్చేపాటికి ద్విచక్ర వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో బాధితులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ శివ సంఘటన స్థలానికి చేరుకొని మిరప పంటను దగ్ధమైన ద్విచక్ర వాహనాలను పరిశీలన చేశారు. డాగ్ స్క్వార్డ, క్యూ టీమును రప్పించి పరిశీలించారు. మిరప పంటలో కొందరు దుండగులు తాగి పడేసిన మద్యం పార్టీలను చేతబడి కుండలో టెంకాయ నిమ్మకాయలు, పూలు వస్తువులను పరిశీలన చేశారు. బాధితులకు పాత కక్షలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో విచారణ చేస్తున్నారు. వరుస సంఘటనలు : బాధిత రైతు చాకలి నాగేంద్రకు కొంత కాలం నుండి వరుస నష్ట సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. 2021 సంవత్సరంలో మిరప నారుకు కలుపు మందు పిచికారి చేసి లక్ష రూపాయలు ఆర్థిక నష్టం కలిగేలా చేశారు. 2022 జులై మాసంలో రెండు వ్యవసాయ సబ్మెర్సిబుల్ మోటర్లను కేసింగ్ పైపులను ధ్వంసం చేసి మోటార్లను భూమిలోకి వదిలేశారు. దీంతో 1,50,000 ఆర్థిక నష్టాన్ని మిగిలించారు. సోమవారం అర్ధరాత్రి నాలుగున్నర ఎకరాల మిరప పంటకు కల్పుమందు పిచికారి చేసి దాదాపు 5 లక్షలను ఆర్థిక నష్టాన్ని కల్పించి రెండు ద్విచక్ర వాహనాలను నిప్పు పెట్టడం వల్ల 1,50,000 నష్టం కలిగించారు. దాదాపు పది లక్షల దాకా ఈ సంవత్సరం కాలంలో నష్టం కలిగించారని బాధితుడు తెలిపారు. డాగ్ స్క్వాడ్, క్లూ టీం తో పోలీసుల ఆరా : తారకపురం గ్రామంలో సోమవారం అర్ధరాత్రి మిరప పంటకు కలుపు మందు పిచికారి చేసి ఆ పంటలో చేతబడి చేసి గ్రామంలో నాగేంద్ర ఇంటి వద్ద ఉన్న ద్విచక్ర వాహనాలను నిప్పు పెట్టడంపై మంగళవారం బొమ్మనహళ్లి శివ సంఘటన స్థలాన్ని పరిశీలించి డాగ్ స్క్వాడ్ క్లూస్ టీంలో రప్పించి వివరాలు సేకరించారు. నిందితుల కోసం గాలిస్తున్నామని ఎస్సై తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ అన్నారు.

5న గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-కూడేరు: 5 6 తేదిలలో. కొర్రకోడులో జరుగు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కుర్రకోడు సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ వడ్డే గంగాధర్లు కోరారు మంగళవారం కూడేరు లో వారు మాట్లాడుతూ. ఈ కార్యక్రమానికి ఉరవకొండ నియోజకవర్గం వైయస్సార్ ఇన్చార్జి వై విశ్వేశ్వర్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. పంచాయతీ పరిధిలోని నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు

క్రీడ నైపుణ్యం వెలికి తీసిందికే క్రీడలు

విశాలాంధ్ర-గుమ్మఘట్ట: యువతలో క్రీడా నైపుణ్యం వెలికి తీసెందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ కాపు ప్రవీణ్ శ్రీకారం చుట్టాడని గుమ్మఘట్ట జెడ్పిటిసి మహేష్ అన్నారు.ఆట ఏదైనా గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు జడ్పిటిసి మహేష్ సూచించారు సోమవారం మండలంలో పులకుంట గ్రామ సమీప మైదానంలో 09 రోజుల నుంచి నిర్వహిస్తున్న రాయదుర్గం యూత్ స్పోర్ట్స్ క్రికెట్ టోర్నమెంట్ ఈరోజు ఫైనల్ మ్యాచ్ నిర్వహించడం జరిగింది. ఈ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ లో గుమ్మఘట్ట, గౌనికుంట జట్లు ఫైనల్ లో తలపడగా విన్నర్ విజేతగా గౌనికుంట జట్టు, రన్నర్ గా, గుమ్మఘట్ట నిలిచారు. విజేత జట్టుకు విన్నర్ కప్ తో పాటు 10,000వేల రూపాయల నగదు ప్రోత్సాహకం, రన్నర్ కప్ తో పాటు 5000వేల రూపాయలు ప్రోత్సాహకం, అందజేశారు. వైసీపీ మండల కన్వీనర్ బోయ మంజునాథ, భవాని ఎంపీపీ , క్లాస్ వన్ కాంట్రాక్టర్ నేత్రపల్లి కాంతారెడ్డి బెలూడు సర్పంచ్ ఉమేష్ బీటీపీ గోవిందు పులకుంట సుధాకర్, తదితరులు పాల్గొన్నారు

ఇంటికే వస్తాం... వైద్యం చేస్తాం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: గ్రామాల్లో సంచార వైద్య సేవలో అందించే 104 సిబ్బంది ఇప్పుడు ఇంటింటికి వచ్చి వైద్య సేవలు అందిస్తున్నట్లు వైద్యాధికారి సఖియా సుల్తాన్ పేర్కొన్నారు మండలంలోని బొల్లనగుడ్డం గ్రామంలో వైద్యాధికారి సపియా సుల్తాన్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజిషియన్ సర్వీసెస్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు, బిపి,సుగర్, పక్షవాతం, గుండెజబ్బులకు,పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు పోస్టికా హారం, తీసుకోవాలని,నీళ్లను రోజుకు 3నుండి 4లీటర్లు తీసుకో వాలని, శారీరక వ్యాయమం అవసరమని,ఆస్తమా రోగులు బీడీ, గుట్కాపొగాకు వస్తువులు తీసుకోరాదని, తెలియజేయటం జరిగింది. వైద్య సిబ్బంది సుశీలమ్మ భార్గవి అరుణ కుమారి ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్104 సిబ్బంది హరి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పట్టణ సిపిఐ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమాన్ని సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలు అయింది అహ్మద్ నగర్ లో ఉపాధ్యాయ శిక్షణ పొంది 1848లో భర్త జ్యోతిరావు పూలే కలిసి బడుగు బలహీన వర్గాల కులాల బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారని తెలిపారు ఆమెపై వేధింపులకు భౌతిక దాడులకు పాల్పడాలని అనేకమైన ఇబ్బందులు పడుతూ విద్యార్థులకు పాఠాలు చెప్పేవారని కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు ,సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వరయ్య, ఏఐటియుసి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, సిపిఐ నాయకులు పుల్లయ్య ,ఏఐఎస్ఎఫ్ నాయకులు వినోద్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు : భారతీయ సంఘసంస్కర్త సామాజిక విప్లవ గారిని ఆధునిక భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయుని నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే అప్పుడే మహిళ సాధికారతకు నిలు వెత్తు రూపమని ప్రతి ఒక్కరు పూలే బాటలో నడవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ అన్నారు. సావిత్రిబాయి పూలే 192 వ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం జడ్పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విద్యార్థులు తల్లిదండ్రులు హాజరై చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాయల్ వెంకటేశులు,అశోక్ కుమార్, మంజులమ్మ, జయశ్రీ, కళ్యాణి,లాల్ స్వామి,రవి కిరణ్, సోమశేఖర్, గోవిందరాజులు, భాస్కర్ రెడ్డి, జీవన్ బాబు రాజగోపాల్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

ప్రజల బాధలకు చలించిన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర -శింగనమల రంగరాయల చెరువు మరవగత ఆరు నెలల నుండి పారుతూ ఉన్నందున పాచి పేరుకుపోయి ద్విచక్ర వాహనాలలో వచ్చి పోయేవారు మరవలో పాచికి జారి కిందపడి కాళ్లు చేతులు విరిగి తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలైన సందర్భాలు అనేకంగా ఉన్నాయి దీన్ని గమనించిన ఉపాధ్యాయులు ద్విచక్ర వాహనదారులు పడే ఈతి బాధలను గమనించి మంగళవారం జెసిబి సహాయంతో ఉపాధ్యాయ సంఘంనాయకుడు కెసి ఆనంద్ వాటిని శుభ్రం చేయించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

సంచార జాతులకు 12 శాతం రిజర్వేషన్ కల్పించండి

విశాలాంధ్ర-గుంతకల్లు : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సంచారజాతుల సంఘం మహాసభలు మంగళవారం పట్టణంలోని బీరప్ప గుడి సర్కిల్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడే సభ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుసంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి. రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్టు కుల్లయప్ప,ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ జోగి వెంకటేష్, బాల సంతు సంగం జిల్లా అధ్యక్షులు జమ్మన్న, వంశ రాజుల సంఘం నాయకులు ఆంజనేయులు, కృష్ణ,సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకట శివుడు యాదవ్, టిడిపి పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, కెవిపిఎస్ నాయకులు జగ్గుల రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పి.రవి మాట్లాడుతూ 33 కులాల సంచార జాతులను 12 శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించి సంచార జాతులను గౌరవించాలని రాజకీయాల్లో కూడా ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ మంత్రి స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. సంచార జాతుల విషయంపై నరేంద్ర మోడీకి వినతి పత్రం ఇచ్చినప్పటికీ సంచార జాతులను ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వం సంచార జాతులకు పథకాలు అందడం లేదని తెలియజేశారు గతంలో చంద్రబాబు నాయుడు 30 వేలు మాత్రం సాయం అందజేశారని అన్నారు. సంచార జాతుల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని తెలియజేశారు.

శిక్షణా తరగతులు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర- ఉరవకొండ పోలీసు ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న అభ్యర్థుల కోసం జై కిసాన్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాల కోసం నిర్వహించే పరీక్షలలో నెగ్గాలని ఉరవకొండ ఎస్సై వెంకటస్వామి తెలిపారు. మంగళవారం ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పది రోజులు పాటు నిర్వహించే శిక్షణా తరగతులు ఆయన ప్రారంభించారు. నిరుద్యోగుల రైతు బిడ్డల అభ్యున్నతి కోసం జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి పది రోజులపాటు ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుంచి ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అల్తాఫ్, వెంకటరమణ, పిడి ప్రశాంత్ పాల్గొన్నారు

In the court of the Prl. District Judge. Anantapuram
Crl. R.P.No: 33/2022

Between:
Menthem SuSeelamma ... **Petitioner**
and
Pappu Sani Nagalinga Reddy and others ... **Respondants**

Notice to Respondant No: 6 & 8
R6 Bhoomireddy Eswaramma w/o Bhoomireddy Janardhan Reddy, D/No: 1-2-323, R.K. Nagar. Anantapuramu town.
R8: Vattem Nagireddy s/o vattem Thirumala Reddy, D/No: 4-56, Loluru village, Singanamala mandal, anantapuramu Dist
పై నెంబరు కేసులో రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తము 11-01-2023వ తేది. ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన అక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

C. Gaffoor, Advocate
Anantapuramu Cell: 9440944670

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 04, జనవరి 2023

సీపీఐ సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి

జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్

విశాలాంధ్ర -నల్లమాడ. మండల వ్యాప్తంగా సీపీఐసభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం .వేమయ్యయాదవ్ పిలుపునిచ్చారు .మంగళవారం మండల కేంద్రంలోని సీపీఐ కాలనీలో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేమయ్యయాదవ్ హాజరై మాట్లాడారు .మండలంతోపాటు సత్యసాయి జిల్లాలో ఆయా మండల కార్యదర్శులు నాయకులు వేగవంతంగా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో అర్హులైన వితంతువు, వికలాంగులు, ఒంటరి స్త్రీలను తదితరలను గుర్తించి అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. సత్యసాయి జిల్లాలో వివిధ కారణాలవల్ల అనేకమంది పెన్షన్లు నిబంధనలు పెట్టి తొలగిస్తున్నారని వాటిని వెంటనే అమలు చేయాలన్నారు. గత 20 దశాబ్దాల కాలం నుంచి గత రూ. 75 ల నుంచి రూ 200 వరకు తీసుకుంటున్న పెన్షన్ల దారులను తొలగించడం ఎంతవరకు సమంజసమన్నారు . తొలగించిన పింఛలను వెంటనే లబ్దదారులకు పంపిణీ చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. వీటికి సీపీఐ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ప్రభుత్వం టిడికో ఇల్లు ,జగనన్న కాలనీలో వాటి నిర్మాణం కోసం రూ 1.80వేలు మాత్రమే ఇస్తున్నారని వాటి మొత్తం ఏ మూలకు సరిపడదని జగనన్న కాలనీలకు రూ 5 ల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు . జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు .పై తెలిపిన సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే సీపీఐ పార్టీ తరఫున భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి అంజినేయులు , సీనియర్ నాయకుడు అయాషాబ్, మండల సీపీఐ కార్యదర్శి కుంచపు చంద్ర, కార్యదర్శి రమణ, సహాయ కార్యదర్శి వెంకట రమణ, మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ పెన్షన్ కింద 2.65 లక్షల మందికి లబ్ధి

విశాలాంధ్ర పుట్టపర్తి : సత్య సాయి జిల్లాలో కొత్తగా మంజూరు అయిన పెన్షన్లు పాతవి కలుపుకుంటే మొత్తం 2,67,149 లక్షల మందికి 74,09,27,000 కోట్లు వైఎస్ఆర్ పెన్షన్ క్రింద లబ్ధి పొందుతున్నారని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ తెలిపారు. మంగళవారం వైఎస్ఆర్ పెన్షన్ వారోత్సవాలు సందర్భంగా కలెక్టరేట్ లో మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కొత్తగా 9,047 మందికి పెన్షన్లు మంజూరు అయినాయన్నారు. కొత్తగా ధర్మవరం నియోజకవర్గంలో 1636 మందికి, హిందూపురం నియోజకవర్గం లో కొత్తగా 963 మందికి పెన్షన్లు, కదిరి నియోజకవర్గం లో 1558 మందికి, మడకశిర నియోజకవర్గం లో కొత్తగా 1241 మందికి, పెనుకొండ నియోజకవర్గం లో 1373 మందికి, పుట్టపర్తి నియోజకవర్గం లో కొత్తగా 1559 మందికి రాప్తాడు నియోజకవర్గం లోని ఇప్పుడు మండలాలకు కొత్తగా 717 మందికి పెన్షన్లు మంజూరు అయినాయన్నారు. గతంలో 2500 రూపాయలు నెలకు పెన్షన్ వస్తుండగా ఈ ఏడాది జనవరి నుంచి 2750 రూపాయలను ప్రభుత్వం పెంచిందన్నారు. ఈ పింఛన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వైఎస్ఆర్ పెన్షన్ కానుక గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, డి ఆర్ డి ఎ పిడి నరసయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం

విశాలాంధ్ర-తలుపుల: ఉపాధ్యాయుల సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తానని త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తమకు అవకాశం ఇవ్వాలని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి బండ్లపల్లి మదన్మోహన్ రెడ్డి తెలిపారు. తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ తమకు ఉపాధ్యాయుల సమస్యలపై అవగాహన ఉందని తనకు అవకాశం ఇస్తే ఏ పార్టీకి కొమ్ము కాయకుండా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తానని పేర్కొన్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర- కదిరి: తూర్పు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోగల ఖాళీగా ఉన్న అంగన్వాడీ, మినీ అంగన్వాడీ కార్యకర్తలు ఆయాల పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తు చేసుకోవాలని తూర్పు ప్రాజెక్టు సిడిపిఓ యం. రాధిక ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. అభ్యర్థులు స్థానికులై ఉండాలని నివాస ధ్రువపత్రం సమర్పించాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఈనెల 06 తేది సాయత్రం లోపు దరఖాస్తులు ఐసిడిఎస్ కార్యాలయం నందు అందజేయాలని తెలిపారు. పూర్తి వివరాలుకు సిడిఓ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

బిసి సెల్ ఉపాధ్యక్షుడిగా నందకుమార్

విశాలాంధ్ర - అగళి : నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా దొక్కలపల్లి నందకుమార్ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నియామక పత్రాన్ని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా అందుకొన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పదవి ని ఇవ్వడం తో తాను మరింత బాధ్యత గా పని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కమిటీలో నన్ను మడకశిర బీసీ సెల్ కమిటీ ఉపాధ్యక్షునిగా నియమించడానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: పట్టణంలోని జోగోని గుంటలో నివసిస్తున్న బెస్త రాజమ్మ ఇటీవల క్యాన్సర్ వ్యాధిన పడి మరణించింది. ఈ సందర్భంగా మంగళవారం సమాచారం అందుకున్న పట్టణ బెస్త సేవా సంఘం పట్టణ అధ్యక్షులు దత్త శివ, రామ్మోహన్, ఓబుల వెంకటపతి, బెస్త శ్రీనివాసులు, బెస్త వెంకటరమణ, గడ్డం కుమార్, బెస్త అంజి, బెస్త కరుణాకర్ లు ఆ కుటుంబానికి వెళ్లి, భర్త బెస్త రామును పరామర్శించి కుటుంబానికి సంతాపాన్ని తెలుపుతూ, రాజమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సంఘం తరఫున 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలో వెలసిన అయ్యప్ప స్వామీ దేవాలయం లో అయ్యప్ప మాలలు ధరించిన స్వాములకు మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా అన్నదానం చేశారు. అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నవంబర్ 14 నుండి జనవరి 14 వరకు 60 రోజులపాటు మాల ధరించిన స్వాములు ఎంతో పవిత్రంగా దీక్షలు చేస్తూ ఉన్నారని, వివిధ పనులను నిమిత్తం పట్టణానికి విచ్చేస్తున్న స్వాములకు ఒక్క పూట అన్నదానం చెయ్యడానికి కృషి చేస్తున్న అయ్యప్ప సేవా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అయ్యప్ప దేవస్థాన అధ్యక్షులు డా. శంకరయ్య,గురు స్వామీ తులసీ సామి,ప్రభాకర్ యాదవ్ పాల్గొన్నారు.

పూలే పోరాట స్ఫూర్తితో విద్యా ,సామాజిక హక్కుల కోసం పోరాడుతాం

విశాలాంధ్ర-కదిరి: సావిత్రిబాయి పూలే 192 వ జన్మదినం పురస్కరించుకొని కదిరి పట్టణంలో మంగళవారం నాడు ఎస్ ఎం జె ఎల్ డిగ్రీ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అని,ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే సతీమణి అని అన్నారు. కుల,మతాలకు అతీతంగా విద్య అందరికి అందాలని, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించి బాలికలకు విద్య నేర్పిన మొదటి మహిళా గురువు అని కొనియాడారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా పోరాటం చేసిన పోరాట యోధురాలు అని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపల్ రమేష్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శేషం మహేంద్ర ,నల్లజోడు పవన్ , జ్యోతి, అయేషా, దివ్య, మనిషా విద్యార్థినులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్: పట్టణంలోని పలు కళాశాలలు, పాఠశాలలో మంగళవారం భారతీయ సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ సత్య కృప మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. వారి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా స్త్రీల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేసిందని తెలిపారు. కళాశాల కరెస్పాండెంట్ డోలా పెద్దిరెడ్డి ,అధ్యాపకులు, పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్: సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో అందరూ ఆదర్శంగా తీసుకొని ముందడుగు వేయాలని కాకతీయ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం కర్రీస్పాండెంట్ నిర్మలాదేవి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా భారతీయ సంఘసంస్కర్త, ఉపాధ్యాయుని, రచయిత్రి అయిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థుల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్మలాదేవితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డైరెక్టర్లు సూర్యప్రకాశ్ రెడ్డి, పద్మ, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన వైకుంఠ ఏకాదశి మహోత్సవం

విశాలాంధ్ర ధర్మవరం టౌన్: పట్టణములోని శ్రీనివాస నగర్లో గల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 1వ తేదీ నుండి మూడవ తేదీ వరకు మూడు రోజులపాటు దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి వైకుంఠ ఏకాదశి మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా, వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా మంగళవారం చివరి రోజు ఉదయం స్వామివారికి ప్రత్యేక అలంకరణతో పాటు, ప్రత్యేక పూజలను అర్చకులు రాజేష్ ఆచార్యులు, మోహన స్వామి నిర్వహించారు. తదుపరి శాంతిహోమం, కలశ ఉద్వాసన, కలసోదకమార్జన, పూర్ణాహుతి ,మహా మంగళహారతి కార్యక్రమాలు భక్తాదులు, దాతల నడుమ ఎంతో వైభవంగా వేదమంత్రాలతో దాదాపు రెండు గంటల పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, శ్రీనివాసులు, రమేష్ కుమార్ ,జింక రాజేంద్ర ప్రసాదు మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ కూడా ముస్ముందు కరోనా తో బాధపడకుండా వాటిని నివారించేందుకు ఈ హోమాలను నిర్వహించామని, ప్రజల కష్టాలు తొలగి, రైతులకు అధిక దిగుబడిలో పంటలు పండాలన్న ఉద్దేశంతో చేయడం జరిగిందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి 2000 మంది భక్తాదులు పాల్గొన్నారు. ఈ వేడుకలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయ సహకారాలు అందించిన వారందరికీ కూడా ఆలయ అభివృద్ధి కమిటీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌దే

విశాలాంధ్ర-గోరంట్ల: ప్రజలకు సంక్షేమ పతకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోంది ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడప కు మన ప్రభుత్వం మంగళవారం గోరంట్ల మేజర్ పంచాయతీ నాలుగవ వార్డు కురాగాయల మార్కెట్, జామియా మసీదు వీధులలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు గజ మాలతో, పూల వర్షం కురిపిస్తూ ఎమ్మెల్యే కు గణ స్వాగతం పలికారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పతకాలు ప్రతి ఇంటికి వెళ్లి చేరుతున్నాయి లేదా ప్రజలకు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని ఆయన దృష్టికి వచ్చిన సమస్యలను అధికారుల ద్వారా అక్కడికక్కడే పరిష్కరిస్తూ గడప గడప కు కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా నాలుగో వార్డ్ మెంబర్ సుభాన్ ఇంటిలో ఎమ్మెల్యేకు మరియు వైఎస్ఆర్సిపి నాయకులకు తేనీటి విందును ఏర్పాటు చేశారు,

సహకార సంఘం క్యాలండర్ ఆవిష్కరణ

గడప గడప కార్యక్రమంలో భాగంగా పాలసముద్రం సహకార సంఘం 2023 నూతన సంవత్సర క్యాలండర్ ను మాజీ మంత్రి,శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షుడు, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ చేతుల మీదుగా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పాలే జయరాం నాయక్, వైస్ చైర్మన్ నూర్ మహమ్మద్,మండల కో అప్షన్ జబ్బర్,సర్పంచ్ సరోజనాగేనాయక్, మండల కన్వీనర్ లక్ష్మినరసప్ప,పట్టణ కన్వీనర్ దనుంజయ రెడ్డి,ఎంపీపీ ప్రమీలా మూర్తి,ఎంపీడీఓ రఘునాథ్ గుప్తా,తహశీల్దార్ రంగనాయకులు,వైస్ ఎంపిపి నాగభూషన్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,జడ్పి కో అప్షన్ డాక్టర్ బాషా,సర్పంచ్ లు శివనంద,గంగప్ప,శివమణి,మొసలి రెడ్డి,నరిసిరెడ్డి,అది,వెంకటరమణ, అశ్వర్థరెడ్డి,ప్రభాకర్ రావు,వాసుదేవ నాయక్,వినోద్ కుమార్,ఆంజనేయులు,చిట్టా తులసి కుమార్,రంగారెడ్డి,నరసింహ రెడ్డి(సమర)మిక్చర్ కృష్ణా రెడ్డి,హిదయ తుళ్ళ,అథావుల్ల,సీఈఓ సందీప్,గంగాధర్,తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి ఘన సన్మానం

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలోని సైక్లింగ్ అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలలో పాల్గొన్న కురుబ రాజు గడేకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని సన్మానించడం జరిగింది. ఈ క్రీడాకారుడు విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలో మంచి ప్రతిభ కనబరిచి షిరిడీలో ఈనెల 5 వ తేది నుండి 8 వ తేది వరకు జరుగు జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలలో ఎంపిక కావడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా సైక్లింగ్ అధ్యక్షుడు కె. సోమశేఖర్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి అనంతపురం జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ అధ్యక్షులు కే.రామకృష్ణ ప్రధాన ప్రధానోపాధ్యాయులు కే.మల్లికార్జున, నారాయణరెడ్డి, కోచ్ లు ఆయుబ్ ఖాన్, భాస్కర్, జయసింహ, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బత్తల యువసేన

విశాలాంధ్ర- తలుపుల: స్థానిక మండల కేంద్రంలో బత్తల యువసేన వైసీపీ కార్యకర్తలు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మండల వ్యాప్తంగా అనేక సేవాకార్యక్రమాలు చెయ్యడానికి అదేవిధంగా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చెయ్యడానికి వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ మరియు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సి.ఇ.సి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చెయ్యడానికి,పార్టీని బలోపేతం చెయ్యడానికి రానున్న రోజుల్లో మండల పర్యటన నిర్వహించబోతున్నామని తెలియజేయడానికి ఈ రోజు ప్రెస్ మీట్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు..ఈ కార్యక్రమంలో జాహ,అఖిల్,కార్తీక్,సూరినేని కిరణ్,మహేష్,ఖాలిద్,కొమ్మెర గంగరాజుమాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన విజిలెన్స్ కమిటీ సభ్యులు

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: మండల పరిధిలోని మేడాపురం గ్రామం లో మంగళవారం రాప్తాడు శాసన సభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మరియు మంటరింగ్ కమిటీ సభ్యుడు గుజ్జల సురేష్ కలిశారు ఈ సందర్భంగా ఆయన మండల కేద్రం లో గిరిజనులు సభలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి గిరిజన భవన నిర్మాణాని కి స్థలం కేటాయించాలని కోరారు, ఎరుకల ఆరాధ్య దైవం, ఎరుకల జాతి మూల పురుషుడు అయిన ఏకలవ్య విగ్రహా నిర్మాణానికి స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఎరుకల సంఘం నాయకులు గంగయ్య, ఓబిలేసు,సత్యమయ్య,రామాంజినేయులు,ముత్యాలు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక బాబయ్య దర్గా

విశాలాంధ్ర పెనుకొండ: పట్టణంలోని బాబాయ్య స్వామి దర్గా మతసామరస్యానికి ప్రతీక హిందూ ముస్లింల ఐక్యతకు చింహం దక్షిణ భారతదేశంలోని పవిత్రమైన దర్గాలలో బాబయ్య దర్గా ఒకటి ఇక్కడ ప్రతి ఏటా ఉరుసు నిర్వహించడం ఆనవాయితీ ఈ ఏడాది కూడా స్వామివారి 750 ఉరుసు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఉత్సవాలలో ప్రధానమైన గంధము పూజ మహోత్సవం 4 వ తేదీన నిర్వహించినట్లు దర్గా పీఠాధిపతి తాజ్ బాబా తెలిపారు 5వ తేదీన దీపారాధన 6 వ తేదీ పకీర్ల ప్రదర్శన 7 వ తేదీన ధూళి పరస 8న కాజా సయ్యద్ మస్తాన్ హుస్సేన్ గంధం పూజ 9న సయ్యద్ బీదర్ షావలి గంధం పూజ 10న హార్మోన్ పకీర్ల ఇతర ఉరుషులకు వెళ్లిపోయే కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు 4వ తేదీ సర్వమత సమ్మేళన కార్యక్రమం నిర్వహించనున్నారు 4వ తేదీన గంధము పూజ సందర్భంగా రాత్రి 9 గంటల నుంచి కవాలి మరియు మందిరం సమీపాన సర్వమేత సమ్మేళనం నిర్వహిస్తారు, దేశ నలుమూలల నుంచి ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరవుతారు ఈ సందర్భంగా జాతీయ సమైక్యత మతసామరస్యం కోసము కృషిచేసిన 50 మంది ప్రముఖులకు నేషనల్ ఇంటిగ్రేటెడ్ అవార్డులను ప్రధానం చేయనున్నట్లు దర్గా పీఠాధిపతి తాజ్ బాబా తెలిపారు, అందులో కర్నూలు జిల్లాకు చెందిన శివ సాయి గురూజీ, బెంగళూరుకు చెందిన శివ మృత్యుంజయ స్వామీజీ, కళా రత్న బిక్కీ కృష్ణ ,మేడిద వెంకటేశ్వరరావు, ఈశ్వరి బ్రహ్మకుమారి హేమలత, తదితరులకు ఈ అవార్డులు అందజేస్తామని ఆయన తెలిపారు



ర్యాలీలపై జీవోలను ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర పుట్టపర్తి: రాష్ట్ర ప్రభుత్వం ర్యాలీలు సభలు సమావేశాలు రోడ్ షోలు అనుమతి నిరాకరిస్తూ ఇచ్చిన జీవోలు వెంటనే ఉపసంహరించుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం వేమా యాదవ్ ఓ ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రజాస్వామికంగా ఇచ్చిన జీవోలను రద్దు చేయకపోతే సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ జీవోలు దగ్ధం చేయడం జరుగుతుందన్నారు. అన్ని మండల కేంద్రాలలో అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలను కార్యకర్తలను నాయకులను కలుపుకొని జీవోలో దగ్ధం కార్యక్రమాన్ని చేపడతామన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-నల్లమాడ 2023 నూతన క్యాలెండర్ ను సీపీఐ జిల్లా కార్యదర్శి యం.వేమయ్య యాదవ్ చేతుల మీదుగా మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక అక్షరాక్షరం అభ్యుదయం ప్రతి వార్తలు సమాజం పట్ల ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ నాయకులకు, పాలకులకు, అధికారులకు, ప్రజలకు తెలియజేస్తూ రాతలు రాస్తున్న ఏకైక పత్రిక విశాలాంధ్ర దినపత్రికని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అంజినేయులు, మండల సీపీఐ కార్యదర్శి కుంచపు చంద్ర, కార్యదర్శి రమణ, సహాయక కార్యదర్శి వెంకట రమణ, ఏఐవైఎఫ్ నరశింహులు, మహిళా అధ్యక్షురాలు తిరుపతమ్మ, ఆదిలక్ష్మి,కదిరి, నల్లమాడ విశాలాంధ్ర విలేకరులు అంజినేయులు, గంగులయ్య పాల్గొన్నారు.

గోరంట్ల: శ్రీ సత్యసాయి జిల్లా.2023 నూతన సంవత్సర విశాలాంధ్ర దినపత్రిక క్యాలెండర్ ను వినుకొండ శాసనసభ్యులు మాల గుండ్ల శంకర నారాయణ మంగళవారం గోరంట్ల పట్టణంలోని ఫంక్షన్ హాల్లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఆవిష్కరించారు, విశాలాంధ్ర విలేఖరి మదన్ మోహన్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాల గుండ్ల తో పాటు మండలంలోని ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు, అలాగే విశాలాంధ్ర దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని, పాఠకులకు ప్రజలకు మంచి కథనాలు అందిస్తూ ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా కథనాలు ప్రచురించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రమీల మూర్తి, వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి జడ్పిటిసి పాలె జయరాం నాయక్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ డాక్టర్ భాష, సర్పంచ్ సరోజ నాగే నాయక్, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ కన్వీనర్ ధనారెడ్డి, సర్పంచులు రామాంజనేయులు, అశ్వర్థరెడ్డి, నర్సిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని చౌలూరు గ్రామంలో వైయస్సార్ సిపి నాయకురాలు మధుమతి రెడ్డి ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ, నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రికని, ఎప్పటికప్పుడు అవినీతిని బట్టు బయలు చేస్తూ, ప్రజల మన్ననలు పొందిన పత్రిక విశాలాంధ్ర అని వారు కొనియాడారువారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంజప్ప, వైఎస్ఆర్సిపి నాయకులు పి.లోకేష్ రెడ్డి, నాగరాజు, అశ్వత్థప్ప, సురేష్ గంగాధరప్ప తో పాటు తదితరులు పాల్గొన్నారు.

"అరుణ్ హాస్పిటల్" నందు
పనిచేయుటకు అనుభవజ్ఞులైన
స్టాఫ్‌నర్స్, ఫార్మాసిస్ట్,
ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను
ఆసక్తి గలవారు తమ పూర్తి బయోడేటా మరియు సర్టిఫికెట్స్‌తో
క్రింది అడ్రస్ నందు సంప్రదించగలరు
అరుణ్ హాస్పిటల్
జనసేన పార్టీ ఆఫీస్ ప్రక్కన, పార్థసారథి నగర్,
ధర్మవరం-515671. శ్రీ సత్యసాయి జిల్లా.
CONTACT : 9440889783

యువర్స్ ఫౌండేషన్ వారి 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
గత 8 సంవత్సరాలుగా ప్రజలమన్ననలు పొందుతూ, పేద ప్రజలకు వివిధ రూపాలలో సేవా కార్యక్రమాలను నిర్వహించడము మాకు ఆనందదాయకం. ముమ్ముందు మరిన్ని సేవలలో ముందడుగు వేస్తాము.
YOURS FOUNDATION
యువర్స్ ఫౌండేషన్
ధర్మవరం - 515 671 , శ్రీ సత్యసాయి జిల్లా.